# సారి

శంకరమంచి సత్యం స్మారక సంక్రాంతి కథల పోటీలో రు. 116 గెలుపొందిన రచన

మసీదుల్నీ, మంటపాల్నీ ఒకే కడుపులో దాచుకున్న పందు ముసలిలా వుంది బనగానపల్లె.

పల్లె శివార్లు దాటి పరుగు దూరం వెళితే ఈడుపోయిన అంటు మామిడి తోట కనిపిస్తుంది. అది కాయకష్టం చేసి రెండు కాన్పుల తర్వాత ఎండిపోయిన కామందుగారి జీతగాడి భార్యలా వెలవెలబోతోంది.

అంటుమామిడి తోట నుంచి నల్లరేగడి భూముల గుండా చెరువు దగ్గరికి వెళ్లే కాలి బాట శ్యామలాంగన అయిన అందమైన ఆడపిల్ల వేసుకున్న పమిటలాగుంది.

## 'చెన్నకేశవ'

చెరువు దాటితే చింత తోపు. తోపు మధ్యలో పోలేరమ్మ గుడి. గుడి నుంచి ఫర్లాంగు దాటితే గులాం నబీపేట.

ఆకాశంలో సూరీడు మధ్య వయస్కుడిలా గుడ్లు మిటకరిస్తూ గులాంనబీపేట జాతర గురించి తెలియ జేద్దామని పెద్ద పెద్ద అంగలు వేస్తూ నడుస్తున్నాడు.

చెరువు దగ్గర చింత చెట్లు నింపాదిగా కొమ్మలు ఆడిస్తున్నాయి. పోలేరమ్మకు పొంగళ్లు పొంగించేందుకు వచ్చిన పిన్నల్నీ పెద్దల్నీ చూసి, కొద్దిసేపట్లో ప్రళయం ముంచుకొస్తుందని తెలిసీ నిమ్మళంగా, గంభీరంగా తల ఊపుతున్న వయసుమళ్లి, అనుభవం పండిన వాళ్లలా వున్నాయి ఆ చెట్లు.

చెట్ల కింద తవ్విన పొయ్యిలు, కుప్పగా పోసిన చిదుగులు చూస్తే రక్తదాహం తీరని యజ్ఞవాటికల్లా వున్నాయి. అక్కడక్కడ కట్టేసిన మేకపిల్లలు మృత్యు గీతాన్నెలా ఆలాపించాలో తెలీక మేఁమేఁఅంటున్నాయి.

చెరువు దగ్గర వెంకట్రాయుడి శరీరంపై సూరీడు నల్లరేగడి చేలల్లో కాసిన వెన్నెల్లా మెరుస్తున్నాడు.

వెంకట్రాయుడు చెరువులో నీళ్ళను తదేకంగా చూస్తూ వున్నాడు. చూసి చూసి చిన్నగా రాళ్లు విసురుతున్నాడు. ఆ విసురుకి కదిలే అలల్లో కలవరపడే చేపపిల్లలు, ఎగిరిపడే కప్ప పిల్లల్ని గమనిస్తున్నాడు.

పోలేరమ్మ గుడి దగ్గర మోగే డప్పులు వెంకట్రాయుడి గుండెల్లో కదం తొక్కుతున్నాయి.

వెంకట్రాయుడు తలెత్తి ఆకాశాన్ని చూశాడు. సూరీడు తెల్ల పంచె కట్టుకుని కళ్ళెర్ర జేసి నిప్పులు కక్కే పెద్దమనిషిలా వున్నాడు. వెంకట్రాయుడు పళ్ళు కొరికాడు. ఈసారి చెరువులో బలం కొద్దీ రాయి విసిరాడు. అది గట్టు దగ్గరగా తిరిగే చేపపిల్లలకు తగిలి, తరువాత చెరువుని కుదిపేసింది. మళ్లీ అలలు... దాంట్లో కలవరపడే చేపలు...

అప్పుడు కనిపించింది వెంకట్రాయుడికి దృశ్యం... పొలిమేర దాటి ఎలబారుతున్న అయ్యను సంపిన కిష్టన్న (అవును అతనే మోతుబరి) మనుషులు... నేలపై రక్తం మడుగులో తన్నుకుంటున్న అయ్య,కొంపముంచిందిరో నాయనో అంటూ అరుస్తూ, ఏడుస్తూ పరుగెత్తుకొని వచ్చిన అమ్మ... ఇదంతా అర్థంగాక చూస్తూ నిలబడిన తను... లీలగా... స్పష్టాస్పష్టంగా...

'ఏడేండ్ల వయసులో అయ్య సచ్చిపోయిండు. అమ్మ యేడ్చింది. ఆ వయసులో తనకు గురుతునేదు. రెండెకరాలు గుత్త (కవులు) కిచ్చింది అమ్మ. నడింపల్లె కోటయ్య అమ్మకు మంచి చెడ్డలు సూసిండు. జొన్న చేలకి అమ్మ కూలికి పోతది.

'తను ఈశ్వరయ్య సత్రంలో అయిత్తరవతులు సదివినాడు. ఆమీన పొలం పనులకి పోయినాడు.'

' కోటయ్య కోట్టంలో కొన్నేళ్లు జీతగాడిగా వుండినాడు. మూడేళ్ళైంది గులాంనబీపేటకొచ్చి.'

అయ్య గురుతొచ్చి అమ్మనడిగితే "నీకెందుకురా అబ్బీ, జాంకులు అడుగుతవు, నువ్వొకింటోడివి కారా అబ్బీ" అని చెప్పేది.

వెంకట్రాయుడు పట్టువదలక మళ్లీ మళ్లీ అడిగేవాడు-"అయ్యనెవురు సంపిండ్రు" అని.

"జాతర రోజు పోలేరి తల్లి బలి అడిగింది. కర్మబ్బీ"

## రచయిత స్వపరిచయం



పుట్టింది ప్రకాశం జిల్లా మారుమూల గ్రామం కంభాండపాడులో. విద్యాభ్యాసం ప్రొద్దుటూరు మరియు తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో. వృత్తి రీత్యా విజయవాడ శ్రీ కాకరపర్తి భావనారాయణ కళాశాలలో హిందీ అధ్యాపకుడ్ని.

శ్రీవాణీ శతకం, జై ఆంధ్ర, మహర్షి దత్తాత్రేయ (యక్షగానాలు), హిందీలో రేడియో కవితలు, నాటికలు, ఉపన్యాసాలు ప్రసారితం అయినాయి. వెలుగొచ్చింది (రేడియో నాటిక), శుభోదయం (నాటకం) మరికొన్ని అనువాదాలు. ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, విశాలాంధ్ర, కలువబాలలలో గేయాలు ప్రచురితమైనాయి.

నా మొదటి కథ 'దుప్పటి' ఆంధ్రజ్యోతిలోనే ప్రచురణకు నోచుకుంది. కలువబాలలో 'మట్టి గోడ', మళ్ళీ ఆంధ్రజ్యోతిలో 'పిడుగు' వెలుగుచూశాయి.

నా కథ 'సారి'కి కన్సొలేషన్ బహుమతి ఇచ్చి నన్ను ప్రోత్సహించి నా బాధ్యతను మరింత పటిష్టం చేసిన ఆంధ్రజ్యోతి సంపాదక వర్గానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

—'చెన్నకేశవ'

అనేది అమ్మ అచ్చమ్మ.

"ఈ జాతర ఆపుసేస్పా. కిష్టన్న జబరదస్తీ ఎన్ని రోజులు? ఇది జరక్కుండే యేం?''

''అట్ట అనబాకబ్బీ. జాతర నేకుంటే ఐదేళ్ల పంటలు పండవు. తాగేందుకు నీల్లుండవు.''

''ఇదాందోనమ్మ బుద్దిగాదు. కోటయ్య మావ సెప్పిండు.'' ఈ మాట వింటూనే అచ్చమ్మ గుండెపై ఎవరో తన్నినట్లుగా వణికింది.

''ఊరందరితోటి మనమూ నడ్వాల. బాట తప్పితే బలుసాకు పుట్టదు.''

''ఈ జాతర కోసం ఇంత కరుసెందుకేయమ్మా, ఎన్ని మేకపోతులు, దున్నపోతులు అమ్మోరికి బలిసేస్పార్."

''అది సేస్పనే మనం యిట్టాగుండేది.''

''నాను దీన్ని ఆపుసేస్పా,''

''నాయబ్బ, ఆ పని సేయమాకురో. మీ అయ్య బోయినకాన్నుంచి నేను మడిసిని కానేదు. నీ మాట లెవురుకైనా తెలిస్పే బతకనియ్యరబ్బీ.''

'అమ్మ బయపడ్తాంది. మొన్నదేత్రి కూడ యిట్టాగే.' ''నువ్వూరుకుండు... బేస్పా కొడుకుల్నీ' అంటూ తుండు భుజానేసుకొని రోడ్డుమీది కొచ్చినాడు.

* * *



ఆ జ్ఞాపకాలు ఇంకా మనసులో మెదుల్తున్నాయి.

'ఇట్లాటి జాతర రోజే పొలిమేరలో రగతం మడుగులో అయ్య, ఓర్నాయనో అంటూ అమ్మ, ఏమీ తెలవక దిగులుగా సూస్తూ తనూ... అదే ... అదే ... జాంకులు... కంటి ముంగల...

'అయ్యను సంపిన ఈ జాతర... అయ్యను పొడిసిన యీ మడుసులు... నాయాల్లు... పందెం నాతో గెలవండిరా... యీ జాతర ఎట్ట జరుగుద్దో సూద్దావి.'

జాతర్ని నిలుపుసెయ్యాలనే పట్టు, ఆ పల్లె వాళ్లపైని పగ వెంకట్రాయుణ్ని ఆవేశపూరితుణ్ని చేస్తున్నాయి.

'పొలంపనికి పోయిన అమ్మ ఎప్పుడో వస్పది. కూడు సరిగ్గుండదు. తోటోల్లు బనగానపల్లెకి బోయి యాపారం సేస్పుండారు. కోటయ్య పనులు తప్ప తనకే వుంది? అయ్య నేడు గద.'

'బండోడిలా ఎందు తిరగాడ్తావురా? సింతసెల్లుకి కాపు కాస్పవా? గోరీలకు మెట్లు గడతవా ఎదవ నాయాల' అనే నర్సిగాడి అవులయమాటలు.

## నూతలపాటి సాహితీ సత్కారం-1988

ప్రసిద్ధ కవి, విమర్శకుడు నూతలపాటి గంగాధరం పేరుతో స్థాపింపబడిన నూతలపాటి సాహితీ అవార్డును గంగాధరం సాహితీ కుటుంబం (రిజిస్టర్డ్) ప్రతి సంవత్సరం మే 29 తేదీన రు 1500/- నగదుతో నూతల పాటి సాహితీ సత్కారం పేరుతో యిస్తుంది. ఈ సంవత్సరం ఆధునిక సామాజిక జీవనం ప్రతిబింబించే ఉత్తమ వచన కవితా సంకలనానికి లేదా కావ్యానికి ఈ అవార్డును ఉద్దేశించారు. అవార్డుకై పరిశీలనకు రచనలు పంపదలచిన కవులు క్రింది సూచనలు పాటించాలని కార్యదర్శి ఎస్. మునిసుందరం తెలియ జేస్తున్నారు.

* సంకలనాలు లేదా కావ్యాలు 1985 జనవరి నుంచి 1987 డిసెంబరులోగా ప్రథమ ముద్రణ జరిగివుండాలి.

* సంకలనం లేదా కావ్య రచయిత ఒకరే అయి వుండాలి.

* ప్రథమ ముద్రణ ప్రతులే పంపాలి.

* అనువాదాలు, వ్రాత ప్రతులు స్వీకరించ బడవు.

* అవార్డు పొందినవారు సన్మాన సభకు తప్పక రావాలి.

* పరిశీలనార్థం నాలుగు పుస్తకాలు – కార్యదర్శి, గంగాధరం సాహితీ కుటుంబం (రిజిస్టర్డ్), 10-3-190 ఎ 2, కోట కొమ్మల వీథి, తిరుపతి - 517 501 చిరునామాకు 15-3-1988 తేదీ లోగా పంపాలి.

## సమాచారమ్

### అఖిల భారత స్థాయి 'నాటికల' పోటీలు

సాహితీ సాంస్కృతిక సంస్థ 'రసమయి' చతుర్థ వార్షికోత్సవాల సందర్భంగా అఖిల భారత స్థాయిలో తెలుగు నాటికల పోటీలు, 'సత్యహరిశ్చంద్ర' (కాటి సన్నివేశం) పోటీలు నిర్వహించేందుకు, సంస్థ కార్యవర్గం నిర్ణయించింది. ఈ నాటికల సప్తాహం 1988 మార్చి 9వ తేదీ నుంచి నాలుగు రోజులపాటు జరుగుతుంది. 13వ తేదీన సంస్థ వార్షికోత్సవ వేడుకలు 'విశిష్ట వ్యక్తి' - 1987 అవార్డు ప్రదానం, తృతీయ తెలుగు సినిమా అవార్డుల ప్రదానంతో బాటు, నాటికల పోటీలలో విజేతలకు కూడా బహుమతులు అందజేస్తారు. ప్రాథమిక పరిశీలనలో ఎన్నికయి, ప్రదర్శనకు ఎంపిక చేసిన నాటికకు రు 600/- పారితోషికం వుంటుంది. ఇది గాక ఉత్తమ ప్రదర్శనకు రు. 1500/-, ద్వితీయ ఉత్తమ ప్రదర్శనకు రు. 1250/- నగదు పారితోషికం, శాశ్వత షీల్డులతో పాటు వ్యక్తిగత బహుమతులు వుంటాయి. శ్రీ చివుకుల రామేశ్వర్, ప్రధాన కార్యదర్శి 14-10-77, మారీసు పేట, తెనాలి నుంచి వివరాలు పొందవచ్చు.

'కట్నాడి పోటిలో తన ముంగరెవురు నిలబడ్తరు?' కిష్టన్నకు యిదే కటకట. నానేం సేసేమ? అయ్యను షంపిన కొడుకులు జాతర సేస్పుండారు!'

'అయిదు సమచ్చరాల నుండి కరువు గదా. ఒప్పుడో పెద్దోల్ల కాలంలో బంకమట్టే తిన్నరంట కూడు నేక. మరిప్పుడో ఒక పూట జొన్నరొట్టె, రెండు పూటల గంజినీల్లు. ఒరికూడు మొగమెరిగింద్రా? నాంజేదు బట్ట (opuntia) పొండ్లు తింటిరి. యల్లమ్మ మనుమడు అట్టనే షచ్చిపోనాడు. జనం కూడు లేక సస్పాంటే యింత కరుజుతో జాతరనా? దీనిపేర ఎన్ని లెక్కలు వసూలు సేస్పారు? యియ్యకుంటే, బేస్పాం (చంపుతాం), పాట్టీ (పార్టీ) పెడతాం అని బెదిరి స్పారూ? సందాలు యియ్యలేనోడికి అప్పలిస్పార్. అంత కంత రాయించుకుంటార్. పొలం కుదవపెట్టుకొని ఆ మీన సంపుతార్. అట్టనే కిష్టన్న పిల్లోల్లకు సదువు బస్పీలో సెప్పిస్పుండాడు. ఈడి ఆట కట్టేస్పాం. కోటయ్య మామ సెప్పిండు. ఈ పెద్దోల్ల ఎదవపని ఎన్నాల్లు? కరువొచ్చి, అప్పలు తీరవలేక యిల్లు సస్పుంటే జాతర పేర్తో వసూల్లు? ఎన్ని పసరాలు (పశువులు) పేణం తీస్పారు.'

'అయ్యసు సంపిందీ జాతరే. నాను పందెవేస్పా. జాతర జరక్కుండా సూస్పా. ఆ పందెం ఎవ్వరికేం తెలవకూడదు.'


* * *

వెరువులో విసిరిన రాయి తగిలి కప్పపిల్ల ఎగిరి వెంకట్రాయుడి ఒళ్లో పడింది. ఉలిక్కిపడి తల తిప్పాడు.

దూరంగా గుడి. తప్పెట్లు, ఊరు. జాతర కోసం జరుగుతున్న యేర్పాట్లు. మళ్లీ గుండెల్లో పగతో కూడిన ఊపు. పిడికిలి బిగించి పళ్ళు పటపట కొరికాడు. చెరువు అదిరిపడ్డట్టు, సూరీడు వణుకుతున్నట్టు కనిపించింది.

'నడింపల్లె కోటయ్య వచ్చిండు. ఈపారి జాతర ఆ అయ్య కూడ జరిపిత్తడంట. నిన్ను పిలుస్పుండాడురో' అనే ఎల్లమంద పిలుపు విన్న వెంకట్రాయుడు ఉన్నట్టుండి లేచాడు. పరుగులాంటి నడకతో గుంపులో చేరాడు. కోటయ్య దగ్గరకు పోయాడు.

'జాతరంటే పడని ఆయనెందుకొచ్చిండబ్బా' అని అనుకుంటుండగా కోటయ్య పక్కకు పిలిచి వెంకట్రాయుడి చెవిలో ఏదో చెప్పాడు. 'రగస్యం నాకు



'గురుతుండాది' అని వాడు జవాబు చెప్పాడు.

సంబరానికి గులాంనబీ పేట జనం గుంపులు గుంపులుగా బయల్దేరారు. బలి యిచ్చే గొర్రె పిల్లలకి, మేక పిల్లలకి పూలు, వేపమండలు కట్టి నడిపిస్తున్నారు. కొందరు ఆడవాళ్ళ వేపమండలు, నిండు కుండలతో నడుస్తున్నారు. అందరికన్నా ముందు కిష్టన్న, కోటయ్య, వాళ్ల అనుచరులూ వున్నారు.

వీరి వెనుక వరుసలోనే నలుగురుమనుషులు దున్నపోతును (బలి పశువు) నాలుగు కాళ్ళకు చేంతాళ్ళు గట్టి పట్టుకుని ముందుకు నడిపిస్తున్నారు. గుడ్డలు చుట్టి ఆముదంతో తడిపిన దున్నపోతు కొమ్ములకు నిప్పంటించారు.

దున్నపోతు (బలి పశువు) ఆ బాధకు తట్టుకోలేక ఎగుర్తూ వుంది. డప్పులు జోరుగా మోగుతున్నాయి. కొందరు కల్లు తాగి ఆ చప్పుళ్లకు అనువనువునా చిందులు తొక్కుతున్నారు. బలి పశువుకు యిరువైపులా సాంబ్రాణి పొగలు మేఘాల్లా అల్లుకున్నాయి.

''ఈతూరి పోలమ్మ తల్లి వానలు కురిపిస్సది''

''రెండు కార్లు జొన్న పండిస్సది''

''అనపకాయలూ,. అంకన్నం కడుపునిండా. మజ్జిగ నీళ్ళూ, చల్లకుండా ఎంతంటే అంత.''

''సెరువు నిండితే వోరి కూటికి కొదవేంది...''

ఎవరికి తోచినట్టు వాళ్ళ అంటున్నారు.

కిష్టన్న మీసం దువ్వుతున్నాడు. జాతర తన వూళ్లో జోరుగా జరుగుతుందన్న భావం స్ఫురిస్తోంది.

కోటయ్య అది చూసి సన్నగా నవ్వాడు. ఆ నవ్వులో వ్యంగ్యం ధ్వనించడం ఎవరికీ కనిపించలేదు.

వెంకట్రాయుడు చిందులేస్తున్నాడు.

'వీరా ముష్టి' చిందులతో ఊగిపోతున్నాడు. వాడి చేతిలో కత్తి మెరుస్తూ, దట్టంగా కమ్మిన మేఘాల్లాంటి పొగలో చిందులు వేస్తూ కనిపిస్తుంది.

('వీరాముష్టి' అనే ప్రత్యేకమైన తెగకుచెందిన వాళ్ళ పశువుని జాతర రోజు నరుకుతారు)

'యాసూదరుడు' పిచ్చి పిచ్చిగా కేకలేస్తూ, పేరు పేరున పెద్ద పెద్ద వాళ్ళని తిడుతూ పోతున్నాడు. కోటయ్య తెగని తిడితే కిష్టన్న మనుషులు ఆనందిస్తున్నారు. కిష్టన్న తెగని తిడితే కోటయ్య మనుషులు సంతోషిస్తున్నారు. కొందరి ఆడ, మగలకి అక్రమ సంబంధాలు కూడా కల్పించి తిడుతున్నాడు. అయితే నేం? ఎవ్వరూ మాట్లాడడం లేదు.

(యాసూదరుడు ఓ ప్రత్యేక పాత్ర. జాతరలో వాణ్ని అందరూ కలిసి నియమించడం జరుగుతుంది. ఒకర్ని తిడితే ఇంకొకరు ఆనందించే 'సాడిస్టిక్ అవుట్ లుక్' (హింసానందం) అప్పుడే వుంది. ఒక్కోసారి వ్యక్తిగతమైన పగలు ఆ జాతర రోజు యిలా తీర్చుకోవడం కద్దు. ఏమైనా ఆ రోజు ఎవ్వరూ మాట్లాడరు)

డప్పుల చప్పుళ్ల కనుగుణంగా మనుషులు లయబద్ధంగా ఎగురుతూ నడుస్తున్నారు.

జాతర చింత తోపు దాటింది.

పోలేరమ్మ గుడి దగ్గర డప్పులు మరింతగా మారుమోగుతున్నాయి.

అంతటా సంధ్య వెలుగులు పరుచుకుంటున్నాయి. సాంబ్రాణి పొగ ఆకాశం అంతా నిండింది. చింత చెట్లు, వేప చెట్లు కళ్ళు నులుముకుంటున్నాయి, యేదో బాధ గుండెల్ని పిండేస్తున్నట్లు.

జరగబోయే అమానుషాన్ని ముందే వూహించినట్లు సూర్యుడి మొహం ఎర్రబడింది.

కిష్టన్న మీసం మళ్లీ దువ్వాడు. రకరకాల అరుపులు, కేకలు అక్కడున్న ప్రతిదాన్నీ కలవరపెడ్తున్నాయి.

పోలేరమ్మ నాలుక సూర్య కాంతులు జ్వరుకుని ఎర్రబడ్డట్టుంది. ఆవురావురంటూ చూస్తుంది.

అమ్మవారి ముందు పొంగళ్ళన్నీ పోశారు. ఇవి 'నాకు చాలవుర' అనే భావన అమ్మవారిలో కనబడితే 'నిజమేనన్నట్లు చింత చెట్లు, వేప చెట్లు తలలూపుతున్నాయి.

జనం హడావిడిగా వున్నారు. బలి పశువు కాలే కొమ్ముల మంటలు తట్టుకోలేక అరుస్తూ, ఎగుర్తూ వుంది. కిష్టన్న మనుషులకు సైగ చేశాడు. కొందరటు వెళ్ళిపోయారు.

బలి పశువును చేంతాళ్ళతో నాలుగు కాళ్ళూ బిగించి పట్టుకున్న నలుగురూ ఒక్కసారిగా నాలుగు వైపుల నుండీ బలంగా లాగారు. అది బిగ్గరగా అరుస్తూ క్రింద పడి ంది. చివరిసారిగా అమ్మవారికి సాగిలపడి మొక్కినట్టుంది....

పోలేరమ్మ చూస్తూ వుంది. దున్నపోతు బోర్లాపడి నిస్సహాయంగా చూస్తోంది. తల ఆడిస్తోంది.

డప్పులు, మనుషుల పొలి కేకలు ఆకాశాన్నంటిన మరుక్షణం దున్నపోతు తలపై కత్తివేటు పడింది.

తెగిపడిన మెడ నుండి రక్తధార అమ్మవారి నాలికపై



అభినయ ఆర్టిస్ట్స్ అకాడమీ ఇటీవల విజయవాడ, గుంటూరులలో కోచింగ్ క్యాంపుల్ని ప్రారంభించిన ఉత్సవంలో ప్రసంగిస్తున్న అకాడమీ ఛైర్మన్ శ్రీ వల్లభనేని జనార్దనరావు. ప్రక్కన వున్నది ముఖ్యఅతిథి శ్రీ తుర్లపాటి కుటుంబరావు, ప్రధాన వక్త శ్రీ రెంటాల గోపాలకృష్ణ, ఆక్టింగ్ లెక్చరర్ శ్రీ మదన్ గ్యాబియెల్, సంయుక్త కార్యదర్శి శ్రీ ప్రసాదనాయుడు

జయరామ్ పబ్లికేషన్స్‌వారి ఆనంద నవలా చంద్రిక పోటీలో బహుమతి పొందిన

నందం రామారావు
నవల
సిరిసిరిమువ్వ
త్వరలో
ప్రారంభం

చిమ్మింది. ముందున్న బోనం పైనా (పొంగళ్ళ కుప్ప) చుట్టూ జనం పైనా ఎగిరిపడింది.

పొగ చుట్టుకోవడం వల్లనేమో ఆ దృశ్యం చూడా లనుకున్నా మబ్బులు చూడలేక కళ్ళు మలుముకుంటు న్నాయి. పురిటిలోనే బిడ్డను పోగొట్టుకున్న తల్లుల్లాగ ఆ వేపచెట్లు, చింతచెట్లు విల విలలాడుతున్నాయి.

అదే క్షణంలో గుంపును తోసుకుంటూ పరుగు పరుగున వచ్చాడు వెంక్రటాయుడు. విసురుగా వచ్చి అమ్మవారికి మొక్కుకున్నాడు.

కిష్టన్న, కోటయ్య, నరసన్న, బలరామన్న అందరూ చూస్తుండగా బలి పశువు నెత్తుటిలో బొటన వేలు ముంచాడు. పోలేరమ్మ కెదురుగ్గా నిలిచాడు.

"ఏందిరా, నీకు పిచ్చిగాని ఎక్కనేదు గదా" అని అందరూ అంటుండగానే......

"నాను ఈ పొలిని గులాంనబీపేట పొలిమేర్లు దాటిస్నా. ఇదే నాను పందెం కాస్సుండా. ఇక మీన ఈ వూళ్లో జాతర జరక్కూడదు. ఇది నా పతిగ్గ. నలుగురు యినుకోండొహో..." అంటూ ఒక చేత్తో తెగిపడిన బలి పశువు తలనూ, మరో చేత్తో బోనం పట్టుకొని మెరుపు లాగా జనంలోకి మాయమయ్యాడు.

అది చూసిన పెద్దలంతా "ఎంక్రటాయుడు ఎల బార్తుండడు పట్టుకోండి" అని కంగారుగా అరిచారు.

జనం అంతా వాడి వెంబడి పరుగెత్తుతున్నారు. "పొలిని పొలిమేర దాటించమాకురో. ఊరు మొత్తం కరువొచ్చి సచ్చిపోతరు."

"నీకేం పొయ్యేకాలంరో... ఎంగ్రటాయుడో... ఆగిపో... పొలిపోతే ఊరికి కలరా వస్సది. జాతర సెయ్యకూడదు" అంటూ జనం అరవసాగారు.

[పొలి: బలి పశువు రక్తంలో చెయ్యి ముంచి అమ్మవారి బోనాన్ని (వండిన అన్నం), తలనూ చేతబట్టుకొని ఆ వూరు పొలిమేర దాటితే 'పొలి' పోవడం అంటారు. ఒకవేల పొలిపోతే ఆ వూళ్లో యికముందు జాతర చెయ్యకూడదు. ఈ పొలి పోవడం ఎవ్వరికీ యిష్ట ముండదు. ఎందుకంటే దాని వల్ల రకరకాల అరిష్టాలు గ్రామానికి కల్గుతాయని వారి మూఢ నమ్మకం.]

## అవివేకం

కన్యాకుమారి గుళ్లోకి
వెళనిస్తే చాక్కా ఏం ఖర్మ
లాగూ కూడ ఉప్పేసే వాడ్నే
బయటెటూ నిండున్న పాళంగా
పుటో(గ్రాపు తీస్తానన్నాడు వాడెటూ

ఒకే ఆకసం
మూడు నీళ్ళ
కళ్ళ తడుముకుటూ
ఆ సాయం సంధ్యారుణిమలో
ఋషి వ్వుడుమ ఇంకొంచెం వుంటే

ఒక్కగా
ఆకలేసింది
బారులో దాహమేసింది

ఆ రాత్రంతా
నాలో మూడు ఆకసాలు
నిద్రపోయినయ్ తీరా
తెల్లా తెల్లారి లేచి కూమన్నపుడు
అదంతా ఒక్క నీరమై
దుఃఖమై నా దిక్కు మారిన
ఖుఖాన చిమ్మిందో నెత్తురు బొట్టు

— 'మో'

వెంక్రటాయుడు చింతతోపుదాటి, చెరువు గట్టు సమీపించాడు.

"ఆగురా ఎంక్రటాయుడా, ఆగు."

"సస్సిపోతవు కొడకా, బేస్సాం, పొలిమేర దాటమాకు."

"ఊరిపేణం తీయమాక... ఉసురు కొట్టుకొని పోతవు. కొ...క... బేస్సాం రోవ్... ఆగు..."

అని అరుస్తూ కిష్టన్న మనుషులు వెంక్రటాయుడి వెనుక బరిసెలతో, క్రరలతో పరుగెత్తుతున్నారు.

వెంక్రటాయుడు కాలిబాటలో గసపెడ్తూ పరుగెత్తుతున్నాడు.

"ఎదవ నా కొడుకులార. మా అయ్యని సంపుతారా, ఊళ్ళో జాతర పేరుతో వసూళ్ళు చేసి, మందికి (జనాలకి) అప్పలిచ్చి పేదోళ్ళ పేణాలు తీస్సుండార్. నాను పొలిమేర దాటి తీరతా" అని అరుస్తూ పరుగు వేగం పెంచాడు వెంక్రటాయుడు.

"ఆగిపో, ఉరకమాకు, సస్సావ్ రోయ్" అంటూ కిష్టన్న మనుషులు, గ్రామ ప్రజలు వెనుక పరుగు తీస్తున్నారు.

జాతర చెయ్యాలనే మూఢ నమ్మకంతో పిచ్చెక్కి వెంబడిస్తున్న మనుషులు ఒంటరిగా పరుగెత్తే లేడి పిల్లను తరిమే పెద్ద పుల్లాగా వున్నారు.

అయ్యను చంపిన ఊరి జనంపై పగ, జాతరంటే అసహ్యం కలిగిన వెంక్రటాయుడు పరుగెత్తే కోడె దూడలా వున్నాడు.

వెంక్రటాయుడు మామిడితోపు దాటాడు.

వెనుక బరిసెలు ఊగి, గాలిలో ఎగిరిన చప్పళ్ళు.

"సూడండిరా పందెం గెలిచినా" అని గట్టిగా అరవబోయాడు.

కాని నలువైపులా కిష్టన్న మనుషులు విసిరిన బరిసెలు శరీరం నిండా గుచ్చుకోవడంతో "అమ్మో" అంటూ నేల కొరిగాడు.

చుట్టూ చూశాడు. నెత్తురు మడుగులో తనూ, చేతుల్లోంచి జారుతున్న దున్నపోతు తల, బోనం...

నెత్తురు మడుగులో తన్నుకుంటున్న అయ్య యిప్పుడు తనని పిలుస్తున్నట్టు దృశ్యం కన్పడింది.

'పొలి'ని పొలిమేరను దాటించబోయిన అయ్యను ఆ రోజు వీళ్ళే చంపారు. ఈ రోజు పొలిని తాను పొలి మేర దాటించాడు. జాతర వల్ల జరిగే అన్యాయాలు, ప్రజల నుండి అక్రమంగా చేసే వసూళ్లు, ఇవ్వని వాళ్లని బెదిరించే తీరూ యిక ఈ వూళ్ళో జరగవన్న తృప్తి వెంక్రటాయుడికి కలిగింది.

పశుబలులకు, పట్టుదలలకు, కక్షలకు ఈ జాతర కారణమౌతుంది. ఈ జాతరని అరికట్టాలని 'పొలి'ని ఊరి పొలిమేర దాటించబోయే వ్యక్తుల్ని నిలువునా బలి పెట్టడం రాక్షసత్వానికి నిదర్శనం.

ఆ తరంలో 'పొలి'ని దాటించబోయిన వెంక్రటాయుడి తండ్రి, ఈ తరంలో 'పొలి'ని పొలిమేర దాటించిన వెంక్రటాయుడు యిద్దరూ సాంఘిక దురాచారానికి బలి అయిన వాళ్ళే.

నెత్తుటి మడుగులో కొట్టు మిట్టాడుతున్న వెంక్రటాయుణ్ణి చూసి ఆకాశం కళ్ళు మూసుకుంది. చుక్కలు భయంగా వణుకుతున్నాయి. కాని గులాంనబీపేట జనం కళ్లల్లో నీటి చుక్కలు లేవు.

వచ్చే సంవత్సరం జాతర జరగదనే దిగులు తప్పితే, ఒక నిండు ప్రాణం పోయిందనే విచారం ఎవ్వరికీ లేదు.

